ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
16-07-2024
మంగళవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 320 | పేజీలు : 8 | వెల : 4
జయభేరి

# పంట రుణమాఫీకి మార్గదర్శకాలు




2 లో



పంటల రుణమాఫీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కుటుంబానికి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ శాఖ స్పష్టం చేశారు. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న రుణాలు మాఫీ కానున్నాయి. పంట రుణమాఫీ సొమ్ము నేరుగా లబ్దిదారుల రుణ ఖాతాలకు జమ కానుది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్మును ప్రభుత్వం విడుదల చేయనుంది.



# కాంగ్రెస్ గూటికి మహిపాల్‌రెడ్డి

- పటాన్‌చెరు ఎమ్మెల్యేను పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్‌రెడ్డి 10కి పెరిగిన కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ శాసనసభ్యుల సంఖ్య
- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం తిరిగి వచ్చిన గాలి అనిల్‌కుమార్

**జయభేరి, హైదరాబాద్, జూలై 15 :**

కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి.. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతోపాటు జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, పలువురు కార్పొరేటర్లు, నేతల అనుచరులు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. సీఎం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు. గూడెం మహిపాల్‌రెడ్డి కుటుంబంపై మైనింగ్ కేసులు నమోదు కావడం, ఆ తర్వాత ఈడీ సోదాలు చేపట్టడం తెలిసిందే. అది జరిగిన కొన్ని రోజులకే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నప్పుడు.. మహిపాల్‌రెడ్డి కూడా వెళ్లడంతో కాంగ్రెస్‌లో ఆయన చేరుతారని ప్రచారం జరిగింది. చివరకు ఆదివారం తన అనుచరులతో సంప్రదింపులు జరిపిన మహిపాల్‌రెడ్డి.. కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. సోమవారం తన అనుచరులతో పాటు సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో బీఆర్ఎస్‌లో చేరిన గాలి అనిల్‌కుమార్.. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. సోమవారం ఆయన కూడా సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా, మహిపాల్‌రెడ్డి చేరికతో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య పదికి చేరింది. ఫిరాయింపుల నిరోధక చట్టంలోని వెసులుబాటు ప్రకారం మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితేనే టీఆర్ఎస్ఎల్పీ విలీనమైనట్లుగా పరిగణిస్తారు. ఈ లెక్కన 26మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరాల్సి ఉంది. ఈ లెక్కన మరో 16మంది ఎమ్మెల్యేలు చేరితే సీఎల్పీలో బీఆర్ఎస్ఎల్పీ విలీనం కానుంది. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో చేరికల ప్రక్రియను సీఎం వేగవంతం చేయనున్నట్లు చెబుతున్నారు.



# ఆగస్టు 15 నాటికి రుణాలను మాఫీ చేస్తాం

- రైతులకు సాగుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.. ఉత్తమ్

**జయభేరి, హైదరాబాద్, జూలై 15:**

తెలంగాణలో ప్రభుత్వం ఆగస్టు 15 లోగా రైతులకు రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తుందని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. తెలంగాణ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా టీపీసీసీ కిషన్ సెల్ ప్రెసిడెంట్ ఎస్ అన్వేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దఫాలో పంట రుణాలను మాఫీ చేసేందుకు కట్టుబడి

...మిగతాది 2 లో


# శాంతి విషయంలో
## ఎంపి విజయసాయి రెడ్డి స్పందన

ప్రతిష్ట దిగజార్చిన వారిని వదలను



**జయభేరి, విజయవాడ:**

దేవాదాయా శాఖ అధికారిణి శాంతి విషయంలో ఎంపి విజయసాయి రెడ్డి స్పందించారు. మీ ఇంట్లో మీ అమ్మకు మీ చెల్లికి మీ తోబుట్టువుకో జరిగితే ఇలాగే అల్లరి చేస్తారా అని ప్రశ్నించారు. మీ చరిత్ర అంతా తెలుసు. ఎక్కడ నుంచి ఏ స్థాయికి వచ్చారు. అన్ని గుట్టు విప్పుతా ఒక మహిళను రోడ్డుకి ఈడ్చి డిబేట్లు పెడతారా. ఇది సంస్కారమేనా అని ప్రశ్నించారు. చదువు రాని వాళ్ళు ఛానల్ పెడుతుంటే చదువుకొని ఎంపీ నైన నేను పెట్టలేనా. త్వరలోనే ఛానల్ పెడతానని అన్నారు. వచ్చిన నెలలోనే ప్రభుత్వం అరాచకాలు సృష్టించి భయభ్రాంతులకు గురిచేస్తుంది. మీ తాటాకు చప్పట్లు భయపడను. మధ్యంతర ఎన్నికలు వచ్చినా ఐదు సంవత్సరాల తర్వాత అయినా వైసీపీ అధికారంలోకి వస్తుంది. నా ప్రతిష్టలు దిగజారిచే వారిని వదిలిపెట్టను. నామీద ట్రోల్ చేసిన యూట్యూబ్ ఛానల్, టీవీ ఛానల్ పై హ్యూమన్ రైట్స్, ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్టీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్, ట్రైబల్ కమిషన్, పార్లమెంటు వరకు పోతానని అన్నారు. బుద్ధి లేనివాడు ఎవడైనా తండ్రి వయసున్న నాకే ఒక ఆదివాసి మహిళను అంటగడతారా. పార్లమెంట్లో వంశీకృష్ణ పై ప్రివిలేజ్ మోషన్ వేస్తా. బుద్ధిలేని ఎండోమెంట్ కమిషనర్ కమిషనర్ కు ఎంక్వయిరీ చేయమని లెటర్ ఇస్తే దాన్ని మీడియాకు ఎలా ఇస్తారు. ఇది కుట్రలో భాగంగానే జరిగిందని ఆరోపించారు.



# భారీగా డ్రగ్స్ పట్టివేత
## అరెస్టైన వారిలో రకుల్ బ్రదర్

**జయభేరి, హైదరాబాద్, జూలై 15**

హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపాయి. సైబరాబాద్ పరిధిలో సోమవారం భారీగా డ్రగ్స్ సీజ్ చేశారు. ఐదుగురు నైజీరియన్లను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 200 గ్రాముల పైచిలుకు కొకైన్ ను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నార్కోటిక్ బ్యూరో, రాజేంద్రనగర్ పోలీసులు, ఎస్.ఓ.టి, ఉమ్మడి ఆపరేషన్ నిర్వహించి డ్రగ్స్ విక్రయిస్తున్న వారితో పాటు కొనుగోలు చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు.టాలీవుడ్ కి చెందిన ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ప్రచారం జరుగుతోంది. దాంతో టాలీవుడ్‌కు, డ్రగ్స్ కు లింక్స్ అని హాట్ టాపిక్ అవుతోంది. నైజీరియన్ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసిన వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. వీరిలో సినీ ప్రముఖులకు సంబంధించిన వారితో పాటు పలువురు వ్యాపారవేత్తల్ని పోలీసులు అరెస్ట్ చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. రాజేంద్రనగర్ పోలీసులు ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడించానున్నారు. దాంతో డ్రగ్స్ కేసులో నిందితుల వివరాలపై క్లారిటీ రానుంది.

# కట్టుదిట్టమైన భద్రత లెక్కింపు షురూ

**46 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు రత్న భాండాగారం రహస్య గదిని ఒడిశా అధికారులు తెరిచారు. జగన్నాథుడి సేవలకు ఆటంకం లేకుండా భాండాగారాన్ని తెరిచినట్లు సీఎంవో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు మధ్యాహ్నం 12 గంటలకు ఆలయం లోపలికి వెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ముందస్తుగా నిర్ణయించిన సమయం ప్రకారం 1.28గంటలకు రహస్య గదిని ఓపెన్ చేశారు.**

...మిగతాది 2 లో

# హస్తం ఖాతాలో మరో కార్పొరేషన్

3 లో

2 లో

# తెలంగాణ సెక్రటేరియట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు

▶▶ మొదటిపేజీ తరువాయి

## పంట రుణమాఫీకి మార్గదర్శకాలు

పంటల రుణమాఫీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కుటుంబానికి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ శాఖ స్పష్టం చేశారు. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న రుణాలు మాఫీ కానున్నాయి. పంట రుణమాఫీ సొమ్ము నేరుగా లబ్ధిదారుల రుణ ఖాతాలకు జమ కానుది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్మును ప్రభుత్వం విడుదల చేయనుంది.

మార్గదర్శకాలు ఇవే..

1. తెలంగాణలో భూమి కలిగి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుంది.
2. ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు వర్తిస్తుంది.
3. తెలంగాణలో రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు.. వాటి బ్రాంచ్‌ల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది.
4. 12.12.2018 తేదీన లేదా ఆ తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09.12.2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది.
5. ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబం రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీకి అర్హులు. 09.12.2023 తేదీ నాటికి బకాయి ఉన్న అసలు, వర్తింపయ్యే వడ్డీ మొత్తం పథకానికి అర్హత కలిగి ఉంటుంది.
5. రైతు కుటుంబం నిర్ణయించడానికి పౌరసరఫరాల శాఖ వారు నిర్వహించే ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) డేటాబేస్ ప్రామాణికంగా ఉంటుంది. కాబట్టి అట్టి కుటుంబంలో ఇంటి యజమాని జీవిత భాగస్వామి పిల్లలు మున్నగు వారు ఉంటారు.
6. అర్హత గల రుణమాఫీ మొత్తాన్ని డీబీటీ పద్ధతిలో నేరుగా లబ్దిదారుల రైతు రుణఖాతాలకు జమ చేయబడుతుంది. పీఏసీఎస్ విషయంలో రుణమాఫీ మొత్తాన్ని డీసీసీబీ లేదా బ్యాంకు బ్రాంచికి విడుదల చేస్తారు. ఆ బ్యాంకు వారు రుణమాఫీ మొత్తాన్ని పీఏసీఎస్‌లో ఉన్న రైతు ఖాతాలో జమ చేస్తారు.
7. ప్రతి రైతు కుటుంబానికి 09.12.2023 తేదీ నాటికి ఉన్న రుణ మొత్తం ఆధారంగా ఆరోహణ క్రమంలో రుణమాఫీ మొత్తాన్ని జమ చేయాలి.
8. ప్రతి రైతు కుటుంబానికి 09.12.2023 నాటికి కలిగి ఉన్న మొత్తం రుణం కానీ లేక రూ. 2 లక్షల వరకు ఏది తక్కువ అయితే ఆ మొత్తాన్ని ఆ రైతు కుటుంబం పొందే అర్హత ఉంటుంది.
9. ఏ కుటుంబానికి అయితే రూ. 2 లక్షలకు మించిన రుణం ఉంటుందో, ఆ రైతులు రూ. 2 లక్షలకు పైబడి ఉన్న రుణాన్ని మొదట బ్యాంకులకు చెల్లించాలి. ఆ తర్వాత అర్హత గల రూ. 2 లక్షల మొత్తాన్ని రైతు కుటుంబీకుల రుణ ఖాతాలకు బదిలీ చేస్తారు.
10. రూ. 2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న పరిస్థితుల్లో కుటుంబంలో రుణం తీసుకున్న మహిళల రుణాన్ని మొదట మాఫీ చేసి, మిగులు మొత్తాన్ని దామాషా పద్ధతిలో కుటుంబంలో పురుషుల పేరు మీద తీసుకున్న రుణాలను మాఫీ చేయాలి.

## ఆగస్టు 15 నాటికి రుణాలను మాఫీ

ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దీని వల్ల లక్షలాది మంది రైతులు తమ ఆదాయాన్ని ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. పంట రుణాల మాఫీ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఆగస్టు 15 లోగా పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. రైతుల ఆర్థిక సాధికారత లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని నీటి పారుదల శాఖ మంత్రి హైలైట్ చేశారు. 2023 డిసెంబర్‌లో అధికారం చేపట్టిన వెంటనే రైతు భరోసా పథకాన్ని ప్రారంభించామని, ఇది రైతులందరికీ ఏడాదికి ఎకరాకు రూ.15,000 పెట్టుబడి మద్దతునిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆయకట్టును పెంచేందుకు కనీస పెట్టుబడితో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల రీడిజైనింగ్, పేరుమార్చి ప్రజాధనాన్ని వృథా చేశారని, వాటి వల్ల రైతులకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి లక్ష ఎకరాలకు కూడా నీరందించలేకపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారాన్ని సృష్టించే బదులు ఆచరణాత్మక పరిష్కారాలు మరియు స్పష్టమైన ఫలితాలపై దృష్టి సారిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. అన్వేష్‌రెడ్డి నియామకంపై అభినందనలు తెలిపిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ పటిష్టమైన సంస్థగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో నకిలీ విత్తనాల వ్యాప్తిని నియంత్రించలేదని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందించడంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా, రైతుల నుండి అన్ని ఉత్పత్తులను కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి కొనుగోలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని, ఎంఎస్‌పి కంటే తక్కువ వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా మధ్యవర్తులు, వ్యాపారులను హెచ్చరిస్తున్నట్లు ఆయన చెప్పారు.తెలంగాణ జనాభాలో దాదాపు 70% మంది వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నారని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యవసాయం ప్రాధాన్యతనిస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందని, వ్యవసాయ కార్యకలాపాలను యాంత్రీకరించడంతో పాటు, వ్యవసాయ దిగుబడిని మెరుగుపరచడానికి మరియు పెంచడానికి సాంకేతికత మరియు కృత్రిమ మేధస్సును ఉపయోగించాలని మంత్రి సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పంట రుణాల మాఫీ సహా పలు కీలక అంశాలపై రానున్న అసెంబ్లీ సమావేశంలో చర్చిస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

✍ జయభేరి, హైదరాబాద్:

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలి దశలో సొంత స్థలం ఉన్నవారికి ఆర్థిక సాయం, రెండో దశలో స్థలం లేని వారికి స్థలంతోపాటు ఆర్థిక సాయం అందజేయనుందని సమాచారం. తొలి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేయనుంది. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలను మూడు విడతల్లో జమ చేయనుంది.

# కట్టుదిట్టమైన భద్రత.. లెక్కింపు షురూ

✍ జయభేరి, భువనేశ్వర్, జూలై 15:

దాదాపు 46 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు రత్న భాండాగారం రహస్య గదిని ఒడిశా అధికారులు తెరిచారు. జగన్నాథుడి సేవలకు ఆటంకం లేకుండా భాండాగారాన్ని తెరిచినట్లు సీఎంవో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు మధ్యాహ్నం 12 గంటలకు ఆలయం లోపలికి వెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ముందస్తుగా నిర్ణయించిన సమయం ప్రకారం 1.28గంటలకు రహస్య గదిని ఓపెన్ చేశారు. సాయంత్రం 5.20 గంటలకు బయటకు వచ్చారు.

రత్న భాండాగారంలో ఉన్న ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను త్వరలో లెక్కించనున్నారు. నిధిని తరలించేందుకు చెక్క పెట్టెలను రెడీ చేసినట్లు సీఎంవో స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆ రత్న భాండాగారంలో ఎన్ని లక్షల కోట్ల నిధి దాగింది.. అసలు అందులో ఏం జరిగింది అనే దాని పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

తొలిరోజు రత్న భాండాగారం మూసివేసిన తరువాత ఆలయ ప్రధానాధికారి అరవింద పాధీ పలు విషయాలు వెల్లడించారు. అరవింద పాధీ మాట్లాడుతూ.. "తలుపులు తెరిచి లోపలికి వెళ్లి చూశాం. భాండాగారానికి మూడు తాళాలు ఉన్నాయి. జిల్లా అధికారుల వద్ద ఉన్న ఏ తాళం చెవి పని చేయలేదు. దాంతో ముందుగానే నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం, మేజిస్ట్రేట్ సమక్షంలో 3 తాళాలు పగలగొట్టాం. అనంతరం గది లోపలికి వెళ్లి, లోపల బీరువాలో, చెక్క పెట్టెల్లో ఉన్న ఆభరణాలను చెక్ చేశాం. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత సమయం తరువాత స్ట్రాంగ్ రూమ్‌ను సీల్ చేశాం. విలువైన వస్తువులను ఒకేసారి తరలించాలి. అందుకు మరింత టైం పడుతుంది. కనుక వాటిని తరలించకూడదని కమిటీ



దీనిని 46 ఏళ్ల కిందట అంటే 1978లో ఓపెన్ చేశారు. ఇప్పటి వరకు మళ్లీ తెరవలేదు. తెరచేందుకు మధ్యలో కొన్ని ప్రయత్నాలు జరిగాయి.. కానీ విఫలమయ్యాయి. గదిలో అంతులేని సంపద ఉందని అక్కడి ప్రజల అపార నమ్మకం. ఈ గదికి నాగబంధం కూడా ఉందని చెబుతారు. గతంలో తెరిచినప్పుడు పాము కనిపించిందని అంటారు. ఈ ఖజానాను పాములు రక్షిస్తూ ఉంటాయని అక్కడి ప్రజలు చెబుతుంటారు. అందుకే ఈ రోజు రత్న భాండాగారం తెరిచే సమయంలో పాములు పట్టే వ్యక్తులను కూడా తీసుకెళ్లారు. అంతేకాదు సాంకేతికతను కూడా ఉపయోగించారు.

నిర్ణయం తీసుకుంది. బహుద యాత్ర, సున వేష పూజలు నిర్వహించి తర్వాత వాటిని తరలించే తేదీని నిర్ణయిస్తాం'' అన్నారు.పూరీ రత్న భాండాగారానికి సంబంధించి మొత్తం మూడు గదులు ఉంటాయి. మొదటిది స్వామి వారికి పూజలో భాగంగా ప్రతీ రోజూ తెరుస్తారు.

రెండవది ముఖ్యమైన సందర్భాల్లో తెరుస్తారు. ఇక మూడవదే అసలైన రత్న భాండాగారం. దీనిని 46 ఏళ్ల కిందట అంటే 1978లో ఓపెన్ చేశారు. ఇప్పటి వరకు మళ్లీ తెరవలేదు. తెరచేందుకు మధ్యలో కొన్ని ప్రయత్నాలు జరిగాయి.. కానీ విఫలమయ్యాయి. గదిలో అంతులేని సంపద ఉందని అక్కడి ప్రజల అపార నమ్మకం. ఈ గదికి నాగబంధం కూడా ఉందని చెబుతారు. గతంలో తెరిచినప్పుడు పాము కనిపించిందని అంటారు. ఈ ఖజానాను పాములు రక్షిస్తూ ఉంటాయని అక్కడి ప్రజలు చెబుతుంటారు. అందుకే ఈ రోజు రత్న భాండాగారం తెరిచే సమయంలో పాములు పట్టే వ్యక్తులను కూడా తీసుకెళ్లారు. అంతేకాదు సాంకేతికతను కూడా ఉపయోగించారు. ఎవరికి ఎలాంటి అపాయం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఏదైనా సమస్య వస్తే.. వెంటనే చికిత్స చేసేందుకు డాక్టర్లను అందుబాటులో ఉంచారు. రత్న భాండాగారం తెరిచే ప్రక్రియ గురించి తెలిసి చాలా మంది గుడికి వచ్చే ప్రయత్నం చేశారు. దీంతో గుడి పరిసర ప్రాంతాల్లో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

రత్న భాండాగారంలోని అంతులేని సంపదను కమిటీ సభ్యులు పెట్టెల్లో భద్రపరుస్తారు. అందుకే ప్రత్యేకంగా తయారు చేసిన ఆరు పెట్టెలను తీసుకెళ్లారు. ఆ తర్వాత వాటిని డిజిటల్ డాక్యుమెంటేషన్ కూడా చేస్తారు. 1978లో ఖజానాలోని సంపదను లెక్కించేందుకు దాదాపు 70 రోజులు పట్టింది. అయినా కూడా లెక్క తేలలేదని చెబుతుంటారు. పూరీ జగన్నాథుని ఖజానాలో వజ్రాలు, కెంపులు, రత్నాలు, బంగారు ఆభరణాలు, వెండి మొదలైన విలువైన వస్తువులు ఉన్నాయని చెబుతారు. రాజుల కాలంలో కూడా స్వామికి చేయించిన నగలు ఇందులో దాచారని కొందరు అంటారు. స్వామివారి సంపదపై అందరిలో ఆసక్తి నెలకొంది. పూర్వ కాలంలో, ప్రతి మూడు లేదా ఐదు సంవత్సరాలకు, ఈ గది తలుపులు తెరిచి సంపద లెక్కించేవారు. చివరిసారి తెరిచినప్పుడు కొన్నింటిని వదిలేయడంతో లెక్కల్లో కొంత గందరగోళం నెలకొంది. అనంతరం హైకోర్టులో దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన కోర్టు.. ట్రెజరీని తెరిచి సంపదను లెక్కించాలని ఆదేశించింది. దీంతో తాజాగా పూరీ జగన్నాథ్ రత్న భాండాగారం తెరచుకుంది.

# తెలంగాణ సెక్రటేరియట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు



✍ జయభేరి, హైదరాబాద్, జూలై 15

తెలంగాణ సెక్రటేరియట్ వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయడం సహా, బీసీ కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో బీసీ జనసభ నాయకులు, నిరుద్యోగులు సచివాలయం వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సచివాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా ఆందోళనకారులను అరెస్ట్ చేసి డీసీఎం వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు.రాష్ట్రంలో బీ.సి కులగణన వెంటనే చేపట్టాలని.. స్థానిక సంస్థల్లో బీ.సీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు, ఓయూ విద్యార్థి జేఏసీ నేత రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. 'ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 10 ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలి. గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి అమలు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్, మూడు నెలలు డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్ 2, 3 పరీక్షల వాయిదా, పోస్టుల సంఖ్య పెంపు తదితర హామీలను నెరవేర్చాలి' అని సర్కారును డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.రాష్ట్రంలో డీఎస్సీ సహా ఇతర పోటీ పరీక్షలు వాయిదా వేయాలంటూ గత కొద్ది రోజులుగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం నగరంలో భారీ వర్షంలోనూ నిరసన తెలిపారు. అశోక్ నగర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల్లోనూ నిరుద్యోగులు గత రెండు రోజులుగా ధర్నాలకు దిగారు. పరీక్షలు వాయిదా, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలపై ప్రభుత్వ తీరుకు నిరసనగా నిరుద్యోగులు సోమవారం సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సచివాలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని భారీగా మోహరించారు. బాహుబలి బారికేడ్లు, ఇనుప కంచెలు, వాటర్ క్యానన్లు ఏర్పాటు చేశారు. అటు, ఇతర ప్రాంతాల నుంచి సచివాలయం ముట్టడించేందుకు తరలివస్తోన్న విద్యార్థులను, నిరుద్యోగులను ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తున్నారు. సెక్రటేరియట్‌కు వెళ్లే అన్ని దారుల్లోనూ నిఘా పెంచారుఅటు, 'ఛలో సచివాలయం' కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఏఐఎస్ఎఫ్ నాయకులను సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. ఉపకార వేతనాలు, బోధన రుసుములు విడుదల చేయాలన్న డిమాండ్‌తో జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి సచివాలయానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు ర్యాలీ చేపట్టారు. వీరిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం స్పందించకుంటే బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించింది.కాగా, పరీక్షలు వాయిదా వేయాలన్న నిరుద్యోగుల ఆందోళనలపై సీఎం రేవంత్ సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. ప్రత్యేక తెలంగాణ సాధించిందే ఉద్యోగాల కోసమని.. ప్రతీసారి పరీక్షలు వాయిదా వేయడం సరికాదని స్పష్టం చేశారు. ఇదే చివరి డీఎస్సీ కాదని.. త్వరలో 5 వేల నుంచి 6 వేల పోస్టులతో మరో డీఎస్సీ నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు.

# డ్రైనేజికోసం రాస్తారోకో

✍ జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం:

డ్రైనేజీని తక్షణమే నిర్మించాలని ని డిమాండ్ చేస్తూ చంద్రుగొండ గ్రామస్తులు చంద్రుగొండ జూలూరుపాడు ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకోటి చేపట్టారు.. వర్షం వస్తే డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరంతా తమ ఇళ్ళలోకే చేరుతుందని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు.. ఎట్టకేలకు ప్రభుత్వం నుండి సుమారు మూడు కోట్లకు పైగా నిధులు డ్రైనేజీ నిర్మాణం కోసం మంజూరయ్యాయని, మరి కొన్ని రోజుల్లో పనులు ప్రారంభించాల్సిన సమయంలో డ్రైనేజీ నిర్మాణం చేపడితే తమ ఇళ్ల కోల్పోవాల్సి వస్తుందని కొందరు వ్యక్తులు డ్రైనేజీ నిర్మాణ పనులను అడ్డుకోవడంతో డ్రైనేజీ నిర్మాణంలో జాప్యం చోటు చేస్తుందని, తమ స్వార్థం కోసం కొంతమంది వ్యక్తులు డ్రైనేజీ నిర్మాణ పనులు అడ్డుకుంటున్నారని దీనితో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు పట్టించుకోకపోవడంతో చేసేదేమీ లేక రాస్తారోకో చేపట్టామన్నారు. గ్రామంలోని అధిక సంఖ్య ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నారని, తక్షణమే డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని వారి కోరారు. విషయం తెలుసుకున్న చంద్రుగొండ ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింప చేశారు.





## రేవంత్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

✍ జయభేరి, హైదరాబాద్:

సీఎం రేవంత్ నిరుద్యోగ యువకులు విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ తన అడ్డగోలు వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. కేటీఆర్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా ముఖ్యమంత్రి తన స్థాయికి దిగజారి, అత్యంత దివాళకోరుతనంతో మాట్లాడారు. నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్న మోతీలాల్ ని అవమానించేలా మాట్లాడారు. అశోక్ నగర్ కోచింగ్ సెంటర్లకు వెళ్లి ఉద్యోగాలు సంపాదించుకున్న రేవంత్ రెడ్డి అదే కోచింగ్ సెంటర్లను, వారిని అవమానించేలా మాట్లాడుతున్నారు. అందుకే తెలంగాణ యువత భగ్గుమంటుంది.మమ్మల్ని దించి మిమ్మల్ని గద్దెనెక్కించిన అదే యువత ఈరోజు మిమ్మల్ని ప్రశ్నిస్తున్నది. 8 నెలల్లో ఇప్పటిదాకా ఒక్క నోటిఫికేషన్ ఇయ్యని మీరు, మిగిలిన నాలుగు నెలల్లో ఏవిధంగా రెండు లక్షల నోటిఫికేషన్లు ఇస్తారో చెప్పాలి. మిమ్మల్ని వదిలిపెట్టము. క్షేత్రంలో నిలదీస్తాం విద్యార్థులతో నిరుద్యోగులతో కలిసి కొట్లాడుతాం ఇది రాజకీయ పార్టీల సమస్య కాదు..లక్షలాదిమంది యువతకు సంబంధించిన అంశం, ఈ అంశంలో రేవంత్ రెడ్డి ఈగోకి, బేషజాలకు పోకుండా నిర్ణయం తీసుకోవాలి. కండకావరం తో మాట్లాడడం రేవంత్ రెడ్డి ఆపాలి.రేవంత్ నిరుద్యోగులు విద్యార్థులపై చేసిన తన వ్యాఖ్యలకి క్షమాపణ చెప్పాలి. రాజకీయ నిరుద్యోగులుగా యువతను రెచ్చగొట్టిన రాజకీయ శక్తులు ముమ్మాటికే రేవంత్, రాహుల్ గాంధీలే. గతంలో ఏ పరీక్ష రాస్తుండని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నిరుద్యోగులతో దీక్ష చేసిందో చెప్పాలి.అశోక్ నగర్ లోని విద్యార్థులను సన్నాసులు అంటున్న రేవంత్, మీరు సన్నాసులా,రాహుల్ గాంధీ సన్నాసులా అనే విషయం చెప్పాలి. అశోక్ నగర్ లో యూనివర్సిటీలో పిల్లలను ఈడ్చుకుపోతున్న అంశం వాస్తవంకాదా రేవంత్ రెడ్డి చెప్పాలి. రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే మాట్లాడుతున్నాడు. ఆయన ముఖ్యమంత్రిని అనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడితే ఆయనకే మంచిది. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగాల పైన, నోటిఫికేషన్ల పైన, జాబ్ క్యాలెండర్ పైన శ్వేత పత్రం ప్రకటించాలి. నిరుద్యోగులు అడుగుతున్న డిమాండ్లను వెంటనే సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలి. గ్రూప్ వన్ మెయిన్స్ రేషియోను 1:100 గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చాలి. అక్టోబర్ నవంబర్ 2023లో తెలంగాణ యువతను రెచ్చగొట్టి అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులను నిరుద్యోగులను రెచ్చగొట్టారు. అనేక అవాకులు చావాకులు పేలి, రాజకీయ నిరుద్యోగాన్ని తీర్చుకోవడానికి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి యువతను రెచ్చగొట్టారు మేము అధికారంలోకి రాగానే వందల నోటిఫికేషన్లు, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఒక్క సంవత్సరంలో ఇస్తామని నమ్మబలికారు. నోటిఫికేషన్ల తేదీల సహా అనేక ప్రకటనలు కూడా ఇచ్చారు. ఇప్పుడు ఒకాయన ముఖ్యమంత్రి అయిండు.. ఇంకొక ఆయన జాతీయస్థాయిలో నాయకుడు అయిండు. కానీ తెలంగాణ నిరుద్యోగులకు దక్కింది శూన్యం, కానీ ఇప్పటిదాకా ఒక్క ఉద్యోగాన్ని కానీ నోటిఫికేషన్ కానీ ఇయ్యలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటిదాకా ఒక్క ఉద్యోగాన్ని కూడా నింపల అశోక్ నగర్, దిల్షుక్నగర్, రాష్ట్రంలోని యూనివర్సిటీలో అడుగుతున్న విద్యార్థులు అడుగుతున్నది కాంగ్రెస్ ఇచ్చిన హామీలనే కదా. రెండు లక్షల ఉద్యోగాల గురించి అడుగుతున్నారు. గ్రూప్ 2 గ్రూప్ 3లో పోస్టులను పెంచమని అడుగుతున్నారు. 50వేల ఉద్యోగాలతో వేస్తామన్న మెగా డీఎస్సీ గురించి అడుగుతున్నారు. కానీ ఇవి అడుగుతున్న నిరుద్యోగులు, యువకుల పైన ముఖ్యమంత్రి అత్యంత దివాళకోరుతనంతో మాట్లాడారు.

# బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమం



**జయభేరి, ఉప్పల్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బోనాల పండుగను పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గంలోని అమ్మవారి ఆలయాలకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాగా మల్లేష్ కురుమ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్సీ యాగా మల్లేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని, ఈసారి ఆలయాలకు ఇచ్చే చెక్కులు బోనాల పండుగకు ముందుగానే వచ్చే విధంగా ఏర్పాటు చేసిన ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికి అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కంటే పది పర్సెంట్ ఎక్కువ ఆలయాలకు డబ్బులు కేటాయించిందని అన్నారు.
అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ..



ఆలయ కమిటీ సభ్యులు ప్రతి గుడి దగ్గర భక్తులకు ప్రత్యేక లైన్లు ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా బోనాలు ఎత్తుకొని వచ్చే మహిళలకు ప్రత్యేక లైను ఏర్పాటు చేసి తొందరగా అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని, టెంపుల్ పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉండే విధంగా జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది సహకారం తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ సిబ్బంది ప్రతి గుడి దగ్గర ఏర్పాటు చేసుకునే విధంగా కమిటీ సభ్యులు ముందుండాలని, ఈసారి బోనాల పండుగకు అంగరంగ వైభవంగా బ్యాండ్ బాజాలు, సౌండ్ సిస్టం తో పాటు అందరూ కలిసి మెలిసి బోనాల పండగ చేసుకోవాలని తెలుపుతూ అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రణీత్, ఈవో భాగ్యలక్ష్మి, jr అసిస్టెంట్ శ్రీకాంత్, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, ప్రభుదాస్, శాంతి సాయిజన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, బండారు శ్రీవాణి, కిక్కిరేణి చేతన, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, మాస శేఖర్, నియోజకవర్గంలోని ఆలయాల కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మేయర్ అజయ్ కు శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ నాయకులు

**జయభేరి, మేడ్చల్ :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ప్రమాణస్వీకారం అనంతరం పదవి భాధ్యతలు స్వీకరించనున్న తోటకూర అజయ్ శాలువాతో సత్కరించి హర్దిక శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ పెంజర్ల స్వామి యాదవ్, కౌడే మహేష్ కురుమ, బత్తుల మధుకర్ యాదవ్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ కురుమ, గుండ్ల పోచంపల్లి పట్టణ మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం వెంకటేష్ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి (బబ్లూ), రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అజయ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**జయభేరి, మేడ్చల్ :**
బోడుప్పల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తోటకూర అజయ్ యాదవ్ కు గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం మేయర్ గా బాధ్యతలు చేపట్టిన అజయ్ యాదవ్ ను గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్ లు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో మేయర్ గా ఎన్నికైన అజయ్ యాదవ్ ప్రజా సేవలో మంచి పేరు తెచ్చుకొని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్ యాదవ్, వినోద్, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల నుండి అప్రమత్తంగా ఉండాలి


**జయభేరి, మేడ్చల్ :**
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుండ భానుచందర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల్లో ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి ప్రమాదకరంగా మారిందని ప్రజలు వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నివాస ప్రాంతాల్లో నీరు నిల్వలు ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేదంటే దోమల వ్యాప్తి పెరిగి అనారోగ్యాల పాలవుతారు అని తెలిపారు. వర్షాకాలంలో రోజు గోరువెచ్చని నీళ్లు త్రాగడం, వేడి పదార్థాలను తినాలని అదేవిధంగా ఇంటి ఆవరణలో ఉన్న చెట్ల కుండీలో మరియు టైర్లలో కుంటలలో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. వ్యాధి యొక్క లక్షణాలు తీవ్ర జ్వరం, వాంతులు, విరోచనాలు, ఆయనట్లయితే వెంటనే దగ్గర్లో ఉన్న డాక్టర్ ను సంప్రదించాలని, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు మున్సిపల్ పట్టణ ప్రజలకు అవగాహన కల్పించాలని కుండ బాను చందర్ కోరారు.

## కేశవరం గ్రామంలో వ్యక్తి అదృశ్యం



**జయభేరి, జులై 15 :**
సెలూన్ దుకాణానికని ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మేడ్చల్ జిల్లా కేశవరం గ్రామంలో చోటు చేసుకుంది. కేశవరం తండాకు చెందిన కేతావత్ గణేష్ ఈ నెల 8న ఉదయం 9 గంటలకి సెలూన్ కి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్ళాడు. ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుంది. పరిసర ప్రాంతాలలో, బంధువుల ఇంట్లో అడిగిన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. 7093413982, 9666363069 ఫోన్ నంబర్ కు సమాచారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విధులకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**జయభేరి, జులై 15 :**
విధులకు వెళ్తున్నానని ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మేడ్చల్ జిల్లా కేశ్వపూర్ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన బుడిగే ఈశ్వర్ కీసరలో విధులు నిర్వర్తిస్తుంటాడు. ఈ నెల 10వ తేదీన విధులకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన ఈశ్వర్ తిరిగి రాలేదు. దీంతో కంగారు పడిన కుటుంబ సభ్యులు అతని ఫోన్ కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. పరిసర ప్రాంతాలలో వెతికినా కూడా ఆచుకి లభించక పోవడంతో నిరాశే ఎదురైంది. 8919225403, 9951560564 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

# హస్తం ఖాతాలో మరో కార్పొరేషన్

- సంక్షేమం అభివృద్ధి మా ప్రధాన కర్తవ్యం
- రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు
- మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు,టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మలిపెద్ది సుధీర్ రెడ్డి



**జయభేరి, మేడిపల్లి, జూలై 15:**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగుతుందని అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లని మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ లు అన్నారు. సోమవారం నాడు మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ గా తోటకూర అజయ్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని పటిష్ఠం చేస్తాయని తెలిపారు. అనంతరం మేయర్ అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పీ చైర్మన్ మల్లి పెద్ది శరత్ చంద్ర రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కర్రే రాజేష్, నర్సింహా యాదవ్ మేడ్చల్ నియోజకవర్గం మండల్ మున్సిపల్, కార్పొరేషన్, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, సీనియర్ నాయకులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్.సి సెల్ బీసీ సెల్, యూత్ కాంగ్రెస్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన

- కొత్త చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు - పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు



**జయభేరి, జులై 15 :**
కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త చట్టాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు అన్నారు. సోమవారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో కొత్త చట్టాలపై ప్రజలకు, యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి రాములు మాట్లాడుతూ నేర న్యాయ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిందనీ వెల్లడించారు. జూలై 1 నుంచి మూడు కొత్తనేర చట్టాలు అమల్లోకి తీసుకు వచ్చిందని పేర్కొన్నారు.
ఇక ఎక్కడి నుంచైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం ఉందన్నారు. పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండానే ఆన్ లైన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకోవచ్చాన్నారు. బ్రిటిష్కాలం నాటి చట్టాలకు ఇకపై తెరపడిందని , భారత న్యాయ వ్యవస్థలో మూడు కొత్త నేర చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాల మాదిరిగా శిక్షకు గురి కాకుండా న్యాయం అందించే దిశగా చట్టాలను రూపొందించారన్నారు. మహిళలు పిల్లల నేరాలపై కొత్త అద్యాయాన్ని జోడించారని చెప్పారు. పిల్లల్ని అమ్మడం, కొనడం, ఘోరమైన నేరంగా పరిగణించారని చెప్పారు. సామూహిక అత్యాచారానికి మరణ శిక్ష లేదా జీవితఖైదు విధించే దిశగా చట్టంలో మార్పులు చేశారన్నారు. ఎవరు కూడ చట్టాలకు అతీతులు కారని , చట్టం దృష్టిలో అందరూ సమానమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీనాథ్. ఎస్ఐలు మునిందర్, అనిత, హారిక, పరుషరామ్, హెడ్ కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమాన విధింపు



**జయభేరి, జులై 15:**
మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం ఉద్దేమర్రి గ్రామంలో శామీర్ పేట్ ఎస్సై మునీందర్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనంతరం సరైన అనుమతి పత్రాలు లేని వాహనాలు, నంబర్ ప్లేట్స్ లేని వాహనాలను తనిఖీ చేసి వాహన చోదకులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మునిందర్ మాట్లాడుతూ వాహనదారులు అన్ని రకాల అనుమతి పత్రాలు వెంట ఉంచుకోవాలని అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు . ఇక ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని కార్లు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని , వాహనదారులు పెండింగ్ లో ఉన్న ఈ చలాన్లను వెంటనే చెల్లించాలని సూచించారు. కాగా ఈ తనిఖీల్లో సిబ్బంది ఏఎస్ఐ అనిత, రాజు , లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## తునికిఖాల్సలో అంగన్ వాడి టీచర్ పదవీ విరమణ

- హాజరైన అంగన్ వాడి సూపర్ వైజర్ రాణి, తోటి అంగన్ వాడి టీచర్లు
- అంగన్ వాడి టీచర్ సుజాతకు మెమొంటోతో ఘన సత్కారం



**జయభేరి, జులై 15:**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి ఖల్సా గ్రామంలో అంగన్ వాడి టీచర్ గా విధులు నిర్వర్తిస్తున్న వేములగట్టు సుజాత పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య ఆక్రమానికి అంగన్ వాడి సూపర్ వైజర్ రాణి, పరిసర గ్రామాల అంగన్ వాడి టీచర్ లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి ప్రశాంత్, హాజరయ్యారు. అనంతరం అంగన్ వాడి టీచర్ సుజాత మురళీధర్ రావు దంపతులను సూపర్ వైజర్, గ్రామ కార్యదర్శి, తో పాటు తోటి అంగన్ వాడి టీచర్ లు మరియు కుటుంబ సభ్యులు మోమెంటో అందచేసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. 38 సంవత్సరాలుగా పదవిలో ఉండడం సాధారణ విషయం కాదని, ఎంతోమంది చిన్నారులకు ఆట పాటలతో విద్యాబోధన అందించడం గర్వించదగ్గ విషయం అని ఈ సందర్భంగా సూపర్ వైజర్ రాణి, గ్రామ కార్యదర్శి ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు ఆమె సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనేది ప్రతీ ఉద్యోగికి సర్వ సాధారణమైన విషయం అయినప్పటికీ ఈ అంగన్ వాడి ఉద్యోగంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడడం గొప్ప విషయం అన్నారు. పదవీ విరమణ అనంతరం వారి సేవలను అందించాలని ఈ సంధర్భంగా పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సుజాత మరియు తోటి అంగన్ వాడి టీచర్లు, కుటుంబ సభ్యులు లక్ష్మీ, రాధ, కొడుకు రాము, కల్పన , అంగన్ వాడి ఆయా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




## బెల్టు షాపుల వల్ల కాపురాలు కూలుతున్నాయంటూ ఆవేదన

- పొన్నాల గ్రామంలో బెల్టు షాపులను ఎత్తివేయాలని గ్రామ మహిళల ఆందోళన

**జయభేరి, జులై 15:**

బెల్టు షాపుల వలన తమ కాపురాలు రోడ్డున పడుతున్నాయంటూ మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం పొన్నాల గ్రామ మహిళలు ఆందోళనకు దిగారు. విచ్చలవిడిగా ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు తమ గ్రామంలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోందనీ బెల్టుషాపులు లేవని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నా అవి లెక్కల వరకే పరిమితమవుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బెల్టు షాపుల వల్ల కొంత మంది వ్యక్తులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బహిరంగంగా మల విసర్జన చేసి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని మండి పడ్డారు.అంతేకాకుండా మద్యం సేవించి తమ ఇంటి ముందే బాటిళ్లు, గ్లాసులు, వాటర్ ప్యాకేట్లు పడేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. బెల్టు షాపుల్లో మద్యం సేవించడం వల్ల ప్రజల ప్రాణాలు చెడిపోతున్నాయని, తాగోచ్చి ఇండ్లల్లో గొడవలు పడి కాపురాలు చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . చిన్న పెద్ద అనే తేడా లేకుండా బెల్టు షాపుల్లో మద్యం సేవిస్తున్నారన్నారనీ ఆరోపించారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి పొన్నాల గ్రామంలో బెల్టు షాపులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకొని, ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రపంచ పేపర్ బ్యాగ్ డే సెలబ్రేషన్స్




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సోమవారం వినూత్న పద్ధతిలో ప్రపంచ పేపర్ బ్యాక్ డే పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్లాస్టిక్ సంచులకు బదులుగా పేపర్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి సహాయపడే అద్భుతమైన ఆవిష్కరణ పేపర్ బ్యాగులే అని అవగాహన కల్పించారు.

## పిఆర్ టియుటిఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

- దేవరకొండ మండల అధ్యక్షులుగా కొర్ర లోక్య నాయక్, ప్రధాన కార్యదర్శిగా దారం దామోదర్



**జయభేరి, దేవరకొండ :**

పి ఆర్ టి యుటి ఎస్ దేవరకొండ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులను జిల్లా అధ్యక్షులు ఫణి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవరకొండ మండల అధ్యక్షులుగా కొర్ర లోక్య నాయక్, మండల ప్రధాన కార్యదర్శిగా దారం దామోదర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ సామ్యా నాయక్, దేవరకొండ డివిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చందర్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాళ్ళ గోవర్ధన్, సభవట్ చిన్న నాయక్, రామావత్ నాగేశ్వరావు, రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లాస్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు,ప్రాథమిక సభ్యులు, తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు అభినందనలు తెలియజేసినారు.

## ప్రజావాణిలో 12 ఫిర్యాదులు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కమిషనర్ భాస్కర్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా పాలనకు సంబంధించి పది దరఖాస్తులు, పెన్షన్ కి సంబంధించి ఒక దరఖాస్తు, ఇతరత్రా ఒక దరఖాస్తు, మొత్తంగా 12 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ రాజు, సిబ్బంది నీల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 5650 మందికి డబుల్ పెన్షన్లు

**జయభేరి, ఖమ్మం, జూలై 15:**




రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5650 మంది అటు ఉద్యోగ పెన్షన్లతో పాటు.. ఆసరా పెన్షన్లు అందుకున్నట్లు సెర్ప్ నివేదికలో వెల్లడైంది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడినట్లు తేలింది.గత ఎన్నికల్లో అధికార మార్పిడితో గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. తాజాగా రాష్ట్రంలో 5650 మందికి డబుల్ పెన్షన్లు అందుతున్నట్లు సెర్ప్ తన నివేదికలో వెల్లడించడం గమనార్హం.ప్రభుత్వ సర్వీసులో పని చేసి రిటైర్మెంట్ అయిన తర్వాత పొందుతున్న పెన్షన్ తో పాటు ఆసరా పెన్షన్ సైతం పొందుతున్న విడ్డూరం చోటు చేసుకోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. రాష్ట్రంలో 5650 మందికి డబుల్ పెన్షన్లు అందుతుండగా ఇందులో 3826 మంది చనిపోయారు. ఇక 1826 మంది ఇప్పటికీ రెండు పెన్షన్లను పొందుతున్నట్లు సెర్ప్ తన నివేదికలో వెల్లడించింది. దీంతో మేల్కొన్న ప్రభుత్వం జూన్ నెల నుంచి ఈ పెన్షన్లను నిలిపివేసింది.ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 427 మందికి అక్రమ పెన్షన్లు అందుతున్నట్లు వెల్లడయ్యింది. వీరందరికీ ప్రభుత్వం ఇప్పటికే నోటీసులు జారీ చేసింది.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఓ వృద్ధురాలికి ఒక లక్షా, 72 వేలు తిరిగి ఇవ్వాల్సిందిగా నోటీసు అందింది. అలాగే ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 139 మందికి సర్కారు నుంచి నోటీసులు అందాయి. నోటీస్ అందిన వారం రోజులలోపు స్పందించి పెన్షన్ రూపంలో పొందిన సొమ్మును తిరిగి చెల్లించకపోతే కేంద్ర, రాష్ట్రాల నుంచి పొందుతున్న సర్వీస్ పెన్షన్ నిలిపివేస్తామని హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ 200 మందికి నోటీసులు అందాయి.రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆగస్టు నుంచి ఆసరా పెన్షన్లను 4వేలు, 6వేలకు పెంచాలని నిర్ణయించింది. ఈ క్రమంలో అక్రమంగా పొందుతున్న పెన్షన్లపై దృష్టి పెట్టింది. ఇలా అక్రమంగా పెన్షన్లు జారీ చేయడంలో కీలక పాత్ర పోషించిన అధికారులపై సైతం చర్యలు తీసుకునే అవకాశం లేకపోలేదు

**కేటీఆర్ సెటైర్స్**

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టు తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ సెటైర్స్ పేల్చారు. తాము వస్తే కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఇదివరకే ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్దిదారుల నుండి సొమ్మును వెనక్కి తీసుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో లబ్దిదారుల నుండి సొమ్మును వెనక్కు రాబట్టే వింత చేష్టలు కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏవో టెక్నికల్ రీజన్స్ చెబుతూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్దిదారుల నుండి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపాలని నోటీసులు ఇస్తోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 80 ఏళ్ల ముసలమ్మ దాసరి మల్లమ్మకు ఆసరా పెన్షన్ కింద వచ్చిన ఒక లక్షా రూ.72 వేలు వెనక్కు కట్టాలని నోటీసులు ఇచ్చారు. ఒంటరి మహిళ, పక్షవాతంతో బాధపడుతూ ఉన్న ఇలాంటి వృద్ధుల నుంచి గతంలో కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నించడం అమానవీయ వైఖరికి నిదర్శనం. కనుక వెంటనే పేదల మీద ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలి. లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలే తిరగబడతారు' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక సాయం




- భర్త జయంతి సందర్భంగా రెండు బీద కుటుంబాలకు నిత్యావసరం సరుకులు పంపిణి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షురాలు రిటైర్డ్ హెల్త్ డిపార్ట్మెంట్ పడమటి శాంతికుమారి పేదరికంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బీద కుటుంబాలకు నిత్యవసర సరుకులు,బియ్యం పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. తన భర్త కీ.శే మహమ్మద్ ఖాజా ఖైరాత్ హుస్సేన్ పుట్టినరోజు జ్ఞాపకార్ధంగా సోమవారం సంఘం వాచ్మెన్ కుటుంబానికి, సంతోషమాత కాలనీ నిరుపేద కుటుంబానికి 50కోలోల బియ్యం, నిత్యావసరం సరుకులు పంపిణీ చేశారు. తన భర్త జ్ఞాపకార్థం బీదవారికి సహాయం చేసే అవకాశం కల్పించిన మా సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య మాట్లాడుతూ.. మా పెన్షనర్స్ సంఘం సభ్యులు పడమటి శాంతికుమారి తన భర్త జ్ఞాపకార్థం నిరుపేదలను ఆదుకోని మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కార్యనిర్వాహాక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, శ్రీమతి గంధం వసంత, కార్యవర్గం సభ్యులు ముసిని వీరయ్య, గుమ్మడవల్లి కోటయ్య, జంపాల యాదగిరి,ఆడిటర్ వనం బుచ్చయ్య సభ్యులు ప్రభాకర్, పెద్దులు తదితరులు పాలుగోని దాత శాంతకుమారి హౌదార్యమునకు హర్షం వ్యక్తం చేశారు.




## ప్రధానమంత్రి ఎల్ పీ జి పంచాయతీ పథకం అవగాహన కార్యక్రమం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండల కేంద్రంలోని తాటికోల్ గ్రామంలో సోమవారం సాయి తిరుమల గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఎల్ పీ జి పంచాయతీ పథకం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో సాయి తిరుమల గ్యాస్ ఏజెన్సీ డీలర్ పున్న శైలజ తమ సిబ్బందితో ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ మహిళలకు ఎల్పిజి పంచాయతీ పథకం లక్ష్యాలను, ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహావసరాల కోసం సంప్రదాయ ఇంధనాన్ని ఉపయోగించే గ్రామీణ ప్రాంతాల్లో ఎల్పిజి కనెక్షన్‌లను పంపిణీ చేసేందుకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజనకు బ్యాకప్‌గా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 'ప్రధాని మంత్రి ఎల్పిజి పంచాయితీ' అనే పథకాన్ని ప్రారంభించారని అన్నారు. మహిళలు వంటింట్లో శ్రమకు దూరంగా ఉండగలుగుతారని, ఎల్ పీ జి కనెక్షన్‌లు వంట సమయాన్ని తగ్గిస్తాయని, కుటుంబం పిల్లలతో ఎక్కువ సమయం గడపడానికి స్త్రీకి స్వేచ్ఛనిస్తాయని గుర్తు చేశారు.ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన అనేది భారత ప్రభుత్వంచే 2016లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమని,ఈ పథకం కింద ప్రభుత్వం దేశంలోని బీపీఎల్ కుటుంబాలకు ఎల్పిజి కనెక్షన్‌లను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఎల్పిజి యొక్క సురక్షిత వినియోగం కూడా ముఖ్యమైనదని అన్నారు.వినియోగదారులు లీకేజీ లేదా ఏదైనా ఇతర సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో వెంటనే తమ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ప్రతి ఇంట్లో దాదాపు ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు తప్పనిసరిగా ఉంటాయని, ఇంతకుముందు అయితే వంట చేసుకోవడానికి కట్టెల పోయి ఉండేదని, కానీ ఇప్పుడున్న బిజీ లైఫ్ లో పల్లెటూర్లలో కూడా కట్టెల పోయి వాడడం బాగా తగ్గిపోయిందని అన్నారు. దాదాపు అందరి ఇళ్లలో ఇప్పుడు గ్యాస్ సిలిండర్ లే వాడుతున్నారని, ప్రతి ఒక్కరూ గ్యాస్ వాడకంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. గ్యాస్ వాడే వంటగదిలోకి గాలి గాలి వెలుతురు బాగా రావాలని అన్నారు. సిలిండర్ను సెల్ఫ్ లో పెట్టి తలుపులు మూయడం లాంటివి చేయకూడదని అన్నారు. సిలిండర్ పై ఎక్స్పైరీ డేట్ ఉంటుందని, ఆ ఎక్స్పైరీ డేట్ ను పరీక్షించి సిలిండర్లు తీసుకోవాలని అన్నారు. గడువు దాటిన సిలిండర్లలో గ్యాస్ లీకేజీలు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, వంట గ్యాస్ పై ప్రతి ఒక్కరికి అవగాహనతో పాటు జాగ్రత్తపడటం ఉత్తమము అని అన్నారు.వినియోగదారులు లీకేజీ లేదా ఏదైనా ఇతర సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో వెంటనే తమ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.కిరణ్, మహేష్, సునీత, నగేష్, ఇంతియస్, తదితరులు పాల్గొన్నారు.

## 20 నుంచి కెఎస్జి జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ టి20 టోర్నీ

**జయభేరి, హైదరాబాద్ జూలై 15:**

స్పోర్ట్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జేఏటీ) ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి కెఎస్జి జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ టి20 టోర్నీ జరగనుంది. 25వ తేదీ వరకు సాగనున్న ఈ టోర్నీలో మొత్తం పది మీడియా సంస్థలకు చెందిన పది జట్లు తలపడనున్నాయి.

ఈ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఎల్‌బి స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్కె ప్రసాద్, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, ట్రోఫీని ఆవిష్కరించారు.

అనంతరం కెఎస్జి సంస్థ చైర్మన్, ఇండి రేసింగ్ టీమ్ ఓనర్ కె.అభిషేక్ రెడ్డి, త్రుక్ష ఫుడ్స్ ఎండి సిహెచ్ భరత్ రెడ్డి, లైఫ్‌స్పాన్ ప్రతినిధి భరణి 10 జట్ల కెప్టెన్లకు క్యాప్స్ అందజేశారు.

అనంతరం ఎంఎస్కె ప్రసాద్ మాట్లాడుతూ.. 'క్రీడా జర్నలిస్ట్‌లతోనే ప్రతిభ కలిగిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని, ప్రొఫెషనల్ పద్ధతిలో జర్నలిస్టులు క్రికెట్ ఆడనుండడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఏ క్రీడలోనైనా ప్రతిభా గల ఆటగాళ్లను వెలుగులోకి తీసుకురావాలంటే అది క్రీడా జర్నలిస్టులతోనే సాధ్యమని, వారి కష్టాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి గౌరవించాలి' అని అన్నారు.




# మూవీభేరి



## ఆరాధ్యను డామినేట్ చేస్తున్న సితార

మహేష్ బాబు కూతురు సితార.. ఐశ్వర్యరాయ్ కూతురుని డామినేట్ చేసిందన్న న్యూస్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఇది హాట్ టాపిక్ గా మారింది. నమ్రత, సితార మ్యాచింగ్ సిల్వర్ కలర్ షరరా డ్రెస్సులు ధరించారు. కాగా పదుల సంఖ్యలో స్టార్స్ పాలొన్న అనంత్ అంబానీ పెళ్లి వేడుకలో నటులు, సెలెబ్స్ మధ్య మాటలు, పలకరింపులు చోటు చేసుకున్నాయి. ఒకరితో ఒకరు ఫోటోలు దిగారు. సెల్ఫీలకు ఫోజిలిచ్చారు.మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్, ఆమె కూతురు ఆరాధ్యలను సితార, నమ్రత కలిశారు.ఈ క్రమంలో సితార వారితో సెల్ఫీ దిగింది. సితార సెల్ఫీ తీయగా నమ్రత, ఐశ్వర్య, ఆరాధ్య ఫోజిచ్చారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆరాధ్యను సితార డామినేట్ చేసింది. అందంలో సితారదే పై చేయి అంటూ కొందరు నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందానికి చిరునామాగా చెప్పుకునే ఐశ్వర్య కూతురినే డామినేట్ చేసిన సితార గ్రేట్ అంటున్నారు.మహేష్ బాబు కూతురిగానే కాకుండా తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్ డెవలప్ చేసుకుంది సితార. ఇన్స్టాగ్రామ్ లో సితారను లక్షల మంది ఫాలో అవుతున్నారు. ఈ హీరోయిన్ రేంజ్ పాపులారిటీ ఆమె మైంటైన్ చేస్తుంది. 12 ఏళ్ల ప్రాయంలోనే సితార ఓ బ్రాండ్ కి అంబాసిడర్ గా చేసింది. తన ఫస్ట్ యాడ్ కి సితార రూ. 1 కోటి రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు సమాచారం. మొదటి సంపాదన సితార ఛారిటీకి ఖర్చు చేసిందట.టీనేజ్ కూడా దాటకుండానే సితార కోట్లు సంపాదించడం విశేషం. సితారకు నటి కావాలనే కోరిక గట్టిగా ఉంది. అందుకే ఇప్పటి నుండే సన్నద్ధం అవుతుంది. డాన్స్ లో శిక్షణ తీసుకుంటుంది. సితార ఇన్స్టాగ్రామ్ పోస్ట్స్ తరచుగా వైరల్ అవుతూ ఉంటాయి.

## ఆగస్ట్ 9న మూవీ కాన్సెప్ట్ వీడియో!



మహేశ్‌బాబు, రాజమౌళి సినిమాకు సంబంధించిన అధికార ప్రకటన కోసం ఆడియన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఆగస్ట్ 9న మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన తొలి ప్రెస్‌మీట్‌ను మేకర్స్ నిర్వహించనున్నారట. ఆ రోజునే మూవీ కాన్సెప్ట్ వీడియోను కూడా విడుదల చేయనున్నట్టు గతంలో వార్తలొచ్చాయి. ఇప్పుడు ఈ సినిమాకు చెందిన మరో తాజా వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. ఈ సినిమాను రాజమౌళి మూడు భాగాలుగా తీయనున్నారట. తొలి భాగంలో మహేశ్ కథానాయకుడు కాగా, మిగతా రెండు భాగాల్లో మహేశ్‌తోపాటు మరో ఇద్దరు స్టార్ హీరోలు కూడా యాడ్ అవుతారట. ఇందులో నిజానిజాలు తెలియాల్సివుంది. ఇదిలావుంటే.. ఈ సినిమా మ్యూజిక్ సిట్టింగ్స్ నెక్స్ మంత్ మొదలుకానున్నాయి. మరోవైపు మిగతా నటీనటుల ఎంపిక కోసం టెస్ట్ షూట్ కూడా జరుగుతున్నది. ఇంకోవైపు మహేశ్‌బాబుకు సంబంధించిన టెస్ట్ షూట్ కూడా కానిచ్చేస్తున్నారట. సెప్టెంబర్ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నదని, ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో భారీ సెట్ల నిర్మాణం కూడా జరుగుతున్నదని తెలుస్తున్నది.



## రామ్ డబుల్ ఇస్మార్ట్ మార్ ముంతా చోడ్ చింతా..

టాలీవుడ్ మూవీ లవర్స్ ఎక్షయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా డబుల్ ఇస్మార్ట్. పూరీజగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తోన్న ఈ మూవీలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మాస్ మ్యూజిక్ జాతర అంటూ పూరీ టీం ఇప్పటికే ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ STEPPAMAAR ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేయగా.. నెట్టింట సందడి చేస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి మార్ ముంతా చోడ్ చింతా సాంగ్ ప్రోమోను లాంచ్ చేశారు. ఇస్మార్ట్ శంకర్‌లో ఫేమస్ అయిన మార్ ముంతా చోడ్ చింతా డైలాగ్‌నే సాంగ్‌గా పెట్టి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు పూరీ. రామ్, కావ్య థాపర్ అండ్ టీంపై పార్టీ మూడ్‌లో సాగుతున్న ఈ మాస్ సాంగ్ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనుందని ప్రోమో చెబుతోంది.

మార్ ముంతా చోడ్ చింతా ప్రోమో..

ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ సాగుతున్న టీజర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఇస్మార్ట్ శంకర్‌కు స్పీకర్ అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ మరో చార్ట్ బస్టర్ ఆల్బమ్ రెడీ చేసినట్టు తాజా సాంగ్ చెప్పకనే చెబుతోంది. డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది.


## లేడీ ఓరియెంటెడ్ స్పై

బాలీవుడ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టి కథానాయికగా రాణిస్తున్నది శార్వరి వాఘ్. 'బంటీ ఔర్ బబ్లీ 2' చిత్రం ఆమెకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. ప్రస్తుతం ఈ భామ యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కిస్తున్న 'అల్ఫా' చిత్రంలో కీలకపాత్రను పోషించనుంది. యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్న తొలి లేడీ ఓరియెంటెడ్ స్పై చిత్రమిదే కావడం విశేషం. ఇందులో అలియాభట్ లీడ్ రోల్‌ని పోషిస్తున్నది. ఇప్పటికే ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నది. 'అల్ఫా' చిత్రంలో శార్వరి వాఘ్ పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని, యాక్షన్ ప్రధానంగా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ సినిమా కోసం శార్వరి వాఘ్ ప్రత్యేకంగా సన్నద్ధమవుతున్నది. ఫిజికల్‌గా మరింత ఫిట్‌గా కనిపించేందుకు కసరత్తులు చేస్తున్నది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్‌మీడియాలో అందరిని ఆకట్టుకుంటున్నాయి. త్వరలో ఆమె 'అల్ఫా' షూటింగ్‌లో పాల్గొనబోతున్నది. ఆదిత్యచోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## తమిళ దర్శకుడితో బన్నీ?

'పుష్ప 2' తర్వాత బన్నీ ఎవరితో చేస్తారు? అనే విషయంపై రకరకాల పేర్లు కొన్ని నెలలుగా వినిపిస్తూనే ఉన్నాయి. మొదట్లో త్రివిక్రమ్ పేరు బాగా వినపడింది. ఆ తర్వాత అట్లీ పేరు. ఇప్పుడు నెల్సన్ పేరు వీరిద్దరికంటే ఎక్కువగా వినిపిస్తున్నది. 'జైలర్' సినిమాతో అఖండ విజయాన్ని అందుకున్నారు నెల్సన్. ఆరు నెలల క్రితమే అల్లు అర్జున్‌కి నెల్సన్ కథ వినిపించారట. కథ నచ్చడంతో బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఫిల్మ్‌నగర్ టాక్. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్‌లో నెల్సన్ బిజీగా ఉన్నట్టు సమాచారం. యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ సమపాళ్లలో ఉండే కథాంశంతో తెరకెక్కనున్న ఈ సినిమాను పాన్‌ఇండియా స్థాయిలో నిర్మించనున్నారట 'రేసుగుర్రం' నిర్మాత నల్లమలపు బుజ్జి. 'పుష్ప 2' తర్వాత బన్నీ చేసే సినిమా ఇదేనని ఫిల్మ్ వర్గాల వినికిడి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com